అభివృద్ధే నా ధ్యేయం.. మరోసారి ఆశీర్వదించండి

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
చిట్యాల,రామన్నపేట మండలాల్లో ఎన్నికల ప్రచారం

చిట్యాల : బోయగుబ్బలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల, నవంబర్ 5 : ఎవరెన్నీ కుట్రలు పన్నినా గెలుపు తనదేనని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ, మొగిలిదోరి గ్రామాల్లో ఆదివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధే తన ఆశయమని మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. తాను ఎప్పుడు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి రోజు గ్రామాల్లో తిరిగి సమస్యలను ఎలా పరిష్కరిస్తున్నది వివరించి ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రంలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు . కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి, సంక్షేమం కుంటుపడుతాయని, ఉచిత విద్యుత్ ఉండదని, పింఛన్లు తగ్గిస్తారని ప్రజలకు వివరించారు. కొన్ని దుష్టశక్తులు తనను ఓడించడానికి శాయశక్తులు లేకుండా కుట్రలు, కుత్రాలు పన్ని ప్రయత్నిస్తున్నాయని కానీ గెలుపు తనదేనని అన్నారు. ఇద్దరు సోదరులు ఓ క్రిమినల్ చరిత్ర ఉన్న వ్యక్తితో కలిసి తనను ఓడించడానికి ప్రయత్నిస్తూ తన అనుచరులను మభ్యపెడుతున్నారని అన్నారు. అభివృద్ధిని , వాస్తవాలు గ్రహించి విజ్ఞతతో ప్రజలు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ కొలను సునీతావెంకటేశ్, సర్పంచులు బోయపల్లి వాణి, ఎంపీటీసీలు ఉప్పరబోయిన అంజమ్మాస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, సింగిల్‌విండో చైర్మన్ రుద్రారం భిక్షపతి, డీసీసీబీ వైస్ చైర్మన్ దయాకర్ ఔడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఆవుల అయిలయ్య, కల్లూరి మల్లారెడ్డి, నాయకులు కర్నాటి ఉప్పల్‌రెడ్డి, తుమ్మల నాగరాజురెడ్డి, రామచంద్రం, ముద్దసాని రమణారెడ్డి, వినయ్, రాచకొండ కిష్టయ్య, పాలెం మల్లేశం, సిలివేరు శేఖర్ పాల్గొన్నారు.

చిట్యాల: ఆరెగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఎమ్మెల్యే చిరుమర్తికిఘనస్వాగతం

ఎన్నికల ప్రచారానికి వచ్చిన చిరుమర్తి లింగయ్యకు ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ, మొగిలిదోరి గ్రామాల్లో ప్రజలు ఆదివారంస్వాగతం పలికారు. కళాకారుల కోలాటాలు, నృత్యాల నడుమ పటాకులు కాలుస్తూ, బ్యాండు వాయిద్యాలతో స్వాగతం పలికారు.

కాంగ్రెస్ నాయకులే కోమటిరెడ్డి బ్రదర్స్‌ను ఓడిస్తారు

రామన్నపేట : కాంగ్రెస్ నాయకులే కోమటిరెడ్డి బ్రదర్స్ తో పాటు నకిరేకల్‌లో వేముల వీరేశాన్ని ఓడిస్తారని బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేట మండలం వెల్లంకి, బోగారం గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్డు షోలో ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న బీఆర్ఎస్ 100 సీట్లతో మూడోసారి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. కాంగ్రెస్ హామీ ఇస్తున్న గ్యారెంటీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ గోగు పద్మా సత్తయ్య, మాజీ వైస్ ఎంపీపీ బదుల ఉమారమేశ్ నాయకులు బందెల రాములు, నీలాదయాకర్, కన్నెబోయిన బలరాం యాదవ్, పోషబోయిన మల్లేశం యాదవ్, బొక్క పురుషోత్తం రెడ్డి, బొక్క మాధవరెడ్డి, ఎండీ అమీర్, వేమవరపు సుధీర్ బాబు, అప్పం లక్ష్మీనర్సు, సాల్వేరు అశోక్, ఎడ్ల నరేందర్ రెడ్డి, రేఖ యాదయ్య, పున్న వెంకటేశ్,ఆవుల శ్రీధర్,బత్తుల వెంకన్న బొలుగుల కృష్ణ, రమేశ్,బాలమణి,కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

- ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల : బీఆర్ఎస్ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దకాపర్తి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ, మోగిలిదోరి, పిట్టంపల్లి, పేరెపల్లి, బొంగోనిచెరువు, వెల్మినేడు, ఏపూరు, గుండ్రాంపల్లి, సుంకెనపల్లి గ్రామాలకు చెందిన ముఖ్యకార్యకర్తలతో ఆదివారం పెద్దకాపర్తిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. తనను ఓడించడానికి కొంత మందిని పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సాహిస్తున్నారని కానీ నిజమైన కార్యకర్తలు, నాయకులెవరూ పార్టీని వీడలేదని అన్నారు. రాష్ట్రం, నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కే అనుకూల పవనాలు ఉన్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కనీసం సీఎం అభ్యర్థి ఎవరో చెప్పుకునే ధైర్యం కూడా లేదన్నారు. గ్రామాల్లో చిన్న, చిన్న సమస్యలు ఉన్నా పక్కన పెట్టి నాయకుల, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని చిరుమర్తి సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా కార్యకర్తలకు తనకు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ కొలను సునీతా వెంకటేశ్, సర్పంచులు బోయపల్లి వాణి, ఎంపీటీసీలు ఉప్పరబోయిన అంజమ్మాస్వామి, దేవరపల్లి సత్తిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ రుద్రారం భిక్షపతి, డీసీసీబీ వైస్ చైర్మన్ దయాకర్ఔడ్డి, మండల పార్టీ అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఆవుల అయిలయ్య, కల్లూరి మల్లారెడ్డి, కర్నాటి ఉప్పల్‌రెడ్డి, తుమ్మల నాగరాజురెడ్డి, రామచంద్రం, ముద్దసాని రమణారెడ్డి, వినయ్, కిష్టయ్య, మల్లేశం పాల్గొన్నారు.

చిన్నకాపర్తిలో చిరుమర్తి ప్రచార రథంపై చిన్నారులు

ఎమ్మెల్యే చిరుమర్తి కి మద్దతుగా చిన్నారులు

చిట్యాల, నవంబర్ 5 : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం మండలంలోని చిన్నకాపర్తి పరిసర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వెళ్లి ర్యాలీ నిర్వహించారు. ఆదివారం కావడంతో పాఠశాలకు సెలవు ఉండడంతో చిన్నారులందరూ ఎమ్మెల్యే రథంపైకి ఎక్కి జై కేసీఆర్.. జై చిరుమర్తి అని నినాదాలు చేయడం ఆకట్టుకుంది.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నార్కట్‌పల్లి, నవంబర్ 5 : నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలిపించాలని ఆదివారం పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పథకాలు పూర్తిస్థాయిలో కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే చిరుమర్తిని మరోసారి గెలిపించాలని కోరారు.

నార్కట్‌పల్లి 6వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాజకీయగా ఎదుర్కోలేకనే అసభ్యకర మాటలు

- విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, జడ్పీటీసీ ధనలక్ష్మి

నకిరేకల్: సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, జడ్పీటీసీ ధనలక్ష్మి

నకిరేకల్, నవంబర్ 5 : రాజకీయంగా ఎదుర్కొన లేక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తమపై ఎంపీపీ శ్రీదేవి దంపతులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఇది సహించబోమని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్ గౌడ్ హెచ్చరించారు. నకిరేకల్ గౌడ సంఘం భవనంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన రోడ్‌షోలో భాగంగా నకిరేకల్ ఎంపీపీ దంపతులు శ్రీదేవి, గంగాధర్‌రావు గౌరవ ప్రజాప్రతినిధులపై వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని ఖండిస్తూ ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక వ్యక్తిగత దూషణలకు దిగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాజకీయ చైతన్యం కలిగిన గౌడ కులస్తులపైన కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. సాటి మహిళ అని చూడకుండా అసభ్యకరంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నాయకులు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని, బీఆర్ఎస్ క్రమశిక్షణ గల పార్టీ..అందుకే ఓపిక పడుతున్నామన్నారు. 50 వేల మెజార్టీతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించుకుంటామన్నారు. సమావేశంలో నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ జానయ్య, కౌన్సిలర్లు రాచకొండ సునీల్, చౌగోని సైదులు, నడిగూడెం సర్పంచ్ మాద నాగరాజు, మాజీ ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ కొండ వినయ్, గౌడ సంఘం డైరెక్టర్లు భూపతి వెంకట నారాయణ, చౌగోని రవి, కొండ యాదగిరి, మాద లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రచారం చేసుకోవాలి : ఎస్ఐ సతీశ్

మాట్లాడుతున్న ఎస్ఐ సతీశ్

శాలిగౌరారం, నవంబర్ 5 : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న అన్ని రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రశాంతంగా ప్రచారాన్ని నిర్వహించుకోవాలని శాలిగౌరారం ఎస్ఐ సతీశ్ సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్‌లకు అందరూ సహకరించాలన్నారు. సమస్యాత్మకమైన గ్రామాల్లో పోలీస్ నిఘాను పెంచనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ చేయూత

లక్ష్మి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

నకిరేకల్, నవంబర్ 5 : నల్లగొండ పెద్దబండ హనుమాన్ గుడి సమీపంలో నివాసముంటున్న సుంకరబోయిన లక్ష్మి బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టడంతో నల్లగొండ ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పించారు. ఏడేండ్ల క్రితం లక్ష్మి భర్త చనిపోయాడు. ఆమెది నిరుపేద కుటుంబ కావడంతో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ నకిరేకల్ ఆధ్వర్యంలో ఆమె కుమారుడు శివకు రూ.20,200 అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేశ్, కర్నాటి నరేశ్, రాచమల్ల శ్రీను, కందుకూరి శ్రీకాంత్, సంకోజు సతీశ్, గుండ్ల సైదులు, మాదగోని కృష్ణ, అల్లి సుభాశ్ పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

ఇనుపాములలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, నాయకులు

కేతేపల్లి, నవంబర్ 5 : త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా జడ్పీటీసీ బొప్పని స్వర్ణలతా సురేశ్ మండల పరిధిలోని ఇనుపాముల గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల రాగ్ని, నాయకులు బొజ్జ అరవింద్, గడ్డం భగవంతరెడ్డి పాల్గొన్నారు.